## ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

# మౌలిక వసతుల అభివృద్ధి



### ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ

# మౌలిక వసతుల అభివృద్ధి

### గౌ॥ ముఖ్యమంత్రి గారి ఫోన్ ఇన్ కార్యక్రమం

24.12.2003 సాయంత్రం 5.30 గం॥ నుంచి 7.00 గం॥ వరకు

## ప్రగతికి బాట :

❖ మౌలిక వసతులంటే ముఖ్యంగా, విద్యుచ్ఛక్తి, రోడ్లు, ఓడరేవులు, విమానాశ్రయాలు మొదలైనవి. ఇవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివి.

❖ ఆర్థిక సామాజిక ప్రగతి చక్కగా వుండాలన్నా, మరింత అభివృద్ధి చెందాలన్నా మౌలిక వసతుల అభివృద్ధి ఎంతో ముఖ్యం.

❖ ఇదేవిధంగా, పేదరిక నిర్మూలనలో కూడా మౌలిక వసతులు కీలకపాత్ర వహిస్తాయి.

- రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రావాలన్నా,
- ఉత్పాదకత పెరగాలన్నా,
- పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడాలన్నా,
- ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలన్నా...

మౌలిక వనరులను అభివృద్ధి చేసుకోవడం అత్యవసరం.

- మౌలిక వసతులు ఎలా వున్నాయనేదాన్ని బట్టి అక్కడ అభివృద్ధి ఏవిధంగా వుందో అంచనా వేయవచ్చు.
- ఒక ప్రాంతానికి ఇతర ప్రాంతాలతో రాకపోకల సంబంధాలు ఏర్పడాలన్నా, ఇతర ప్రాంతాలతో వున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నా రవాణా వ్యవస్థ మెరుగ్గా వుండాలి.
- అప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.
- గ్రామీణ ఆర్థిక రంగం అభివృద్ధి అనేది అక్కడి
  - ఉద్యోగావకాశాలు
  - మార్కెట్ సౌకర్యాలు
  - సిబ్బంది రాకపోకల సదుపాయాలు

  మొదలైన అంశాలపై ఆధారపడి వుంటుంది. ఇవన్నీ అభివృద్ధి చెందాలంటే గ్రామాలకు చక్కని రవాణా సౌకర్యాలు వుండాలి.
- ఇండస్ట్రియల్ పార్కులు, రీసెర్చి పార్కులు, బిజినెస్ ఇన్‌క్యుబేటర్స్ వంటి ఇతర మౌలిక వసతులు కూడా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతో అవసరం.
- అందువల్లనే 'విజన్-2020' డాక్యుమెంట్‌లో రాష్ట్రంలో మౌలిక వసతులను అభివృద్ధి చేయాలన్న అంశానికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది.





- విజన్ - 2020లో ఆశించిన విధంగా మన రాష్ట్రంలో ఏటా 9-10% ఆర్థిక ప్రగతి వుండాలంటే మౌలిక వసతులను బాగా మెరుగుపరచాలని నిర్ణయించి, ఆ దిశగా అనేక చర్యలు చేపట్టడం జరిగింది.

## మౌలిక వసతుల అభివృద్ధికి తీసుకున్న ముఖ్యమైన చర్యలు

- దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో "ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఎనేబ్లింగ్' ' చట్టాన్ని 2001లో తీసుకురావడం జరిగింది.
  - ఈ చట్టం కింద ఎ.పి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అథారిటీని ఏర్పాటు.
  - దీనివల్ల ప్రైవేటు రంగం భాగస్వామ్యానికి అవకాశం.
  - మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, ఆర్థిక సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్, లెదర్ ఇండస్ట్రీ తదితర అనేక రంగాలలో మన రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల కల్పన.
- ఇదే విధంగా ప్రైవేటు రంగ భాగస్వామ్యంతో హైటెక్ సిటీ, బయోటెక్నాలజీ పార్కులు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హార్డ్‌వేర్ పార్కు, ఫుడ్ ప్రాసెసింగ్ పార్కు, అపెరల్ పార్కు, విశాఖపట్నం పారిశ్రామిక నీటి సరఫరా ప్రాజెక్టు మొదలైనవి ఏర్పాటు.
- ఎ.పి.ఐ.ఐ.సి. నోడల్ ఏజెన్సీగా వైజాగ్ - కాకినాడ మధ్య 'స్పెషల్ ఎకనమిక్ జోన్' ఏర్పాటు.
- రాష్ట్రంలో అన్ని రంగాల విద్యుత్ అవసరాలకు సరిపడా, సకాలంలో విద్యుత్ సరఫరా చేయాలని, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న లక్ష్యంతో విద్యుత్ రంగంలో మౌలిక

వసతులను పెంపొందించడం జరిగింది.

❖ రాష్ట్రంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాలన్నింటికి విస్తృతంగా మౌలిక వసతులను ఏర్పాటు చేయడానికి చర్యలు.

❖ గ్రామాలకు పక్కా రోడ్లు వేయడం, ప్రధాన ఆర్థిక కేంద్రాలతో గ్రామాలను కలపడానికి అత్యధిక ప్రాధాన్యం.

❖ దీనివల్ల గ్రామాలలో విద్య, వైద్య సౌకర్యాల వంటి ప్రాథమిక అవసరాలు మెరుగుపడతాయి.





# విద్యుత్ రంగం

❖ ఏ రాష్ట్రమైనా అభివృద్ధిని సాధించాలంటే అత్యంత ప్రధానమైనది విద్యుత్ రంగం.

❖ ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాలకు విద్యుత్ ఎంతో అవసరం.

❖ రాష్ట్ర ప్రజల ప్రగతికి కొలబద్ద విద్యుత్ వినియోగం.

❖ అలాంటి విద్యుత్ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.



❖ అవసరమైన మేరకు సరైన వేళల్లో నాణ్యమైన విద్యుత్‌ను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం.

❖ అభ్యుదయకరమైన, పారదర్శకమైన, ప్రగతిదాయకమైన విద్యుత్ విధానం.

❖ రాష్ట్ర శ్రేయస్సు, అన్ని వర్గాల వినియోగదారుల, ప్రజల ప్రయోజనమే ప్రభుత్వ ధ్యేయం.

## 1994కు ముందు పరిస్థితి

- అప్పట్లో విద్యుత్ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది.
- తక్కువ ప్లాంట్ లోడ్ ఫాక్టర్ - 68.7%



- ముందుచూపు లేదు.
- ఎం.ఒ.యు ప్రాజెక్టులు (ఐ.పి.పి.ఎస్‌కు గ్యాస్ ఇచ్చారు. ఐతే గ్యాస్ లభ్యతకు సరిపడే విధంగా కాంట్రాక్టు కెపాసిటీ లేదు).
- నాగార్జునసాగర్ టైల్ పాండ్ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే శ్రీశైలం ఎడమగట్టున విద్యుత్ కేంద్ర నిర్మాణాలు.
- ప్రణాళికా రూపకల్పనలో అశ్రద్ధ.
- విద్యుత్ రంగంలో అతి తక్కువ పెట్టుబడులు.
- 1994-95లో రూ.944 కోట్ల నష్టం.





- లోవోల్టేజిపై రైతుల నుంచి తరచుగా ఫిర్యాదులు, విద్యుత్ సరఫరాలో తీవ్ర వైఫల్యాలు.
- వ్యవసాయ రంగంపై తీవ్ర నిర్లక్ష్యం.
- వారాల తరబడి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను మార్చకపోవడం.
- సమాజంలోని రైతులు, విద్యార్థులు, గృహిణులు, వ్యాపారవేత్తలతో సహా అన్ని వర్గాల వారికి ఇబ్బందులు.
- వేసవి కాలంలో విపరీతంగా కరెంటు కోత - గ్రామాలలో 8 గంటలు, పట్టణాలలో 4 గంటలు.
- వివిధ వర్గాల ప్రజలు ఆందోళనలు.
- ధర్నాలు, రాస్తారోకోలు, అసెంబ్లీలో చర్చలు.
- రైతులపై ప్రతికూల ప్రభావం.
- వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులకు దెబ్బ.

## అనేక సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలు :

- కొన్నేళ్ళుగా ఆర్థిక, ఇతర సమస్యలు చుట్టుముట్టాయి.
- సబ్సిడీలు పెరిగిపోవడం, వినియోగదారులు బిల్లులు పెట్టకపోవడం, రుణాలు పెరిగిపోవడం, తగినంతగా పెట్టుబడులు పెట్టకపోవడం.
- 1990-91 సంవత్సరంలో రాష్ట్ర విద్యుత్ బోర్డు చట్టబద్ధమైన 3% ఆదాయాన్ని సాధించలేక పోవడంతో ఆర్థిక సమస్యలు ఆరంభమయ్యాయి.

- 1994 వరకు అడ్జస్ట్‌మెంటుల ద్వారా 3% రాబడిని చూపారు.
- 1995 తర్వాత నుంచే రాష్ట్ర విద్యుత్ బోర్డుకు సహాయం అందింది.

## విద్యుత్ రంగ సంస్కరణలు :

- వినియోగదార్ల అవసరాలు తీర్చడానికి, రాష్ట్రంలో ఆర్థిక ప్రగతిని సాధించడానికి మానవీయ కోణంలో విద్యుత్ సంస్కరణలు చేపట్టబడ్డాయి.
- 1999 ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 1998 ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణల చట్టం అమలులోకి వచ్చింది.
- నాణ్యమైన విద్యుత్‌ను అందించడం ద్వారా వినియోగదార్లను సంతృప్తి పరచడానికి ఏపిజెన్‌కో, ఏపిట్రాన్స్‌కో సంస్థలు సమర్థవంతంగా పనిచేయడం ప్రారంభించాయి.

## సంస్కరణల ప్రయోజనాలు :

- స్థాపిత శక్తి

  1993 - 5,635 మెగావాట్లు

  2003 - 10,635 మెగావాట్లు

  - అదనంగా ఏర్పాటు చేసిన స్థాపిత శక్తి - 5,000 మెగావాట్లు
  - దేశంలో మహారాష్ట్ర తరువాత మనదే ద్వితీయ స్థానం.
- దేశం మొత్తం మీద 28,913 మెగావాట్ల అదనపు స్థాపిత శక్తి ఏర్పాటు కాగా మన రాష్ట్రంలోనే 5 వేల మెగావాట్లు అదనంగా రావడం విశేషం.





## కొత్తగా మన రాష్ట్రంలో వచ్చిన ప్రాజెక్టులు :

| ప్రాజెక్టు పేరు | స్థాపిత శక్తి (మెగవాట్లలో) |
|---|---|
| రాయలసీమ థర్మల్ (II యూనిట్) | 210 |
| కొత్తగూడెం థర్మల్ (V స్టేజ్) | 500 |
| ఎగువ సీలేరు (IV యూనిట్) | 60 |
| సింగూరు | 15 |
| శ్రీశైలం (లెఫ్ట్ బ్యాంక్) | 900 |
| విజ్జేశ్వరం (పశ్చిమ గోదావరి) | 172 |
| జేగురుపాడు (పశ్చిమ గోదావరి) | 233 |
| స్పెక్ట్రమ్ (కాకినాడ) | 191 |
| బి.ఎస్.ఇ.ఎస్. ఆంధ్ర (సామర్లకోట) | 220 |
| లాంకో (కొండపల్లి) | 355 |
| వి.టి.ఎస్. (యూనిట్ VI) | 210 |
| సింహాద్రి (విశాఖపట్నం) | 1000 |
| కేంద్ర విద్యుత్ ప్రాజెక్టులలో రాష్ట్ర వాటా | 328 |
| సాంప్రదాయేతర (నాన్ కన్వెన్షనల్) | |
| మిని పవర్ ప్లాంట్లు | 606 |











- నాలుగు వేల కోట్ల రూపాయలు రుణం ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు అంగీకారం.
- డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ పునరుద్ధరణకు 346 కోట్లు, సాంకేతిక సహాయానికి 196 కోట్ల గ్రాంటును డి.ఎఫ్.ఐ.డి. (DFID) మంజూరు చేసింది.
- శ్రీశైలం పునరుద్ధరణకు 390 కోట్లు, సింహాద్రి పునరుద్ధరణ పథకానికి 311 కోట్లు ఒ.ఇ.సి.ఎఫ్ (OECF) మంజూరు.
- గ్రామీణ విద్యుద్దీకరణ పనులకు రూరల్ ఎలెక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ 2,467 కోట్లు మంజూరు.
- కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టు (KTPS) ఐదవ దశ పూర్తి.
- విజయవాడ థర్మల్ ప్రాజెక్టు (VTPS) విస్తరణకు జర్మనీకి చెందిన కె.ఎఫ్.డబ్ల్యు. సంసిద్ధత.
- ప్రపంచ బ్యాంకు, ఒఇసిఎఫ్ సహాయం చేసే ప్రాజెక్టులకు పి.ఎఫ్.సి. (PFC) కౌంటర్ పార్టు ఫండింగ్.
- పాత రుణాల చెల్లింపుల రీ-షెడ్యూల్.
- తగ్గిన అనేక లోవోల్టేజి ప్రాంతాలు.
- ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌పై భారీ పెట్టుబడులు.
- పదవ పంచవర్ష ప్రణాళికలో 4,100 మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం.

## దేశంలోనే ఉత్పత్తిలో అత్యుత్తమ పనితీరు :

- ❖ విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఎ.పి. జెన్‌కో బ్రహ్మాండంగా పనిచేసింది.
- ❖ 88.9%తో అత్యధిక ప్లాంట్ లోడ్ ఫాక్టర్ సాధన.
- ❖ రాయలసీమ థర్మల్ ప్రాజెక్టు, విజయవాడ థర్మల్ ప్రాజెక్టు, కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టు ఐదవ దశ స్టేషన్లు కేంద్ర ప్రభుత్వానికి చెందిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఉత్పాదకత అవార్డులను గెలుచుకున్నాయి.



- ❖ విజయవాడ థర్మల్ ప్రాజెక్టు 1994-95 నుంచి వరుసగా 9 సార్లు బంగారు పతకాలను గెలుచుకుంది.
- ❖ రాయలసీమ థర్మల్ ప్రాజెక్టు 1998-99 నుంచి 2002-03 వరకు వరుసగా ఐదేళ్ళు బంగారు పతకాలను సాధించింది.
- ❖ కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టు (ఐదవ దశ) 1999-2000 నుంచి 2002-03 వరకు వరుసగా నాలుగేళ్ళు బంగారు పతకాలను సాధించింది.





- ❖ శ్రీశైలం డ్యాం వద్ద ఒక శతకోటి ఘనపుటడుగుల నీటిని నిల్వ చేసేందుకు నిర్మిస్తున్న "వెయిర్" 2004 జూన్ నాటికి పూర్తవుతుంది.
- ❖ 2004 జూన్ నుంచి రివర్సబుల్ టర్బయిన్ పనిచేస్తుంది.
- ❖ రోజూ ఆరు గంటల పాటు 9 వేల మెగావాట్ల పీక్ జెనరేషన్.

### గత 100 నెలలలో సాధించిన ఫలితాలలో ముఖ్యమైనవి

| | మొత్తం |
|---|---|
| విద్యుత్ రంగంలో పెట్టుబడులు | రూ॥ 12,002 కోట్లు |
| టి అండ్ డిలో పెట్టుబడులు | రూ॥ 6,758 కోట్లు |
| పెంచిన కెపాసిటీ (మెగావాట్లు) | 5,000 |
| ఇ.హెచ్.టి. సబ్‌స్టేషన్లు | 74 |
| 33/11 కె.వి. సబ్ స్టేషన్లు | 877 |
| డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు | 1.56 లక్షలు |
| వ్యవసాయ వినియోగం (మెగా యూనిట్లు) | 12,520 |
| మొత్తం సర్వీసులు | 66.90 లక్షలు |
| పెంచిన వ్యవసాయ సర్వీసులు | 7.52 లక్షలు |
| మొత్తం సబ్సిడీ కేటాయింపులు | రూ॥ 31,472 కోట్లు |

### గత 100 నెలలలో సాధించిన ఫలితాలలో ముఖ్యమైనవి

| | మొత్తం |
|---|---|
| వ్యవసాయ రంగానికి సబ్సిడీ | రూ॥ 19,482 కోట్లు |
| విద్యుదీకరించిన శివారు గ్రామల సంఖ్య | 8,717 |
| విద్యుదీకరించిన గిరిజన గ్రామాలు, జనావాసాల సంఖ్య | 7,364 |
| విద్యుదీకరించిన దళిత వాడల సంఖ్య | 6.541 |
| విద్యుదీకరించిన బలహీన వర్గాల కాలనీల సంఖ్య | 7,923 |

# విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీలలో పెట్టుబడులు

- పెట్టుబడి ... రూ.12,002 కోట్లు
- విద్యుత్ ఉత్పత్తికి ఏ.పి.జెన్‌కో పెట్టుబడి ... రూ.5,244 కోట్లు
- ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌పై పెట్టుబడి ... రూ.6,758 కోట్లు
- ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్‌పై సాలీనా సగటు పెట్టుబడి 90 శాతం.



**గత 100 నెలలలో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ రంగాలలో పెట్టుబడులు ( జిల్లాల వారీగా )**

| జిల్లా | మొత్తం | శాతం |
|---|---|---|
| శ్రీకాకుళం | 96.64 | 1.40 |
| విజయనగరం | 232.07 | 3.43 |
| విశాఖపట్నం | 258.54 | 3.83 |
| తూర్పుగోదావరి | 305.87 | 4.53 |
| పశ్చిమగోదావరి | 273.55 | 4.05 |
| కృష్ణా | 259.50 | 3.84 |
| గుంటూరు | 180.10 | 2.67 |
| ప్రకాశం | 182.07 | 2.69 |
| నెల్లూరు | 137.55 | 2.04 |
| కోస్టల్ | 1923.90 | 28.47 |





**గత 100 నెలలలో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ రంగాలలో పెట్టుబడులు ( జిల్లాల వారీగా )**

| జిల్లా | మొత్తం | శాతం |
|---|---|---|
| చిత్తూరు | 528.76 | 7.82 |
| కడప | 296.04 | 4.38 |
| అనంతపురం | 313.26 | 4.64 |
| కర్నూలు | 243.13 | 3.60 |
| రాయలసీమ | 1381.19 | 20.44 |

**గత 100 నెలలలో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ రంగాలలో పెట్టుబడులు ( జిల్లాల వారీగా )**

| జిల్లా | మొత్తం | శాతం |
|---|---|---|
| హైదరాబాద్ | 265.28 | 3.93 |
| రంగారెడ్డి | 578.32 | 8.56 |
| మహబూబ్‌నగర్ | 337.69 | 5.00 |
| మెదక్ | 404.96 | 5.99 |
| నిజామాబాద్ | 279.60 | 4.14 |
| ఆదిలాబాద్ | 168.42 | 2.49 |
| వరంగల్ | 268.03 | 3.97 |
| కరీంనగర్ | 293.85 | 4.35 |
| ఖమ్మం | 330.73 | 4.89 |
| నల్గొండ | 525.59 | 7.78 |
| తెలంగాణ | 3452.47 | 51.09 |
| రాష్ట్రంమొత్తం | 6757.57 | 100.00 |

## ఆర్థిక పనితీరు :

- విద్యుత్ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా సబ్సిడీ మొత్తాన్ని విడుదల చేస్తోంది. అప్పుడప్పుడు ఆ మొత్తాన్ని అడ్వాన్స్‌గా ఇచ్చింది.
- ఇచ్చిన మొత్తం సబ్సిడీ రూ.31,472 కోట్లు
- 2003 డిసెంబరు వరకు సబ్సిడీ మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే విడుదల చేసింది.

**విద్యుత్ రంగానికి సబ్సిడీ జిల్లాల వారీగా**

| జిల్లా | మొత్తం సబ్సిడీ (రు. కోట్లలో) | శాతం |
|---|---|---|
| శ్రీకాకుళం | 291 | 0.92 |
| విజయనగరం | 153 | 0.48 |
| విశాఖపట్నం | 264 | 0.84 |
| తూర్పుగోదావరి | 887 | 2.82 |
| పశ్చిమగోదావరి | 1866 | 5.93 |
| కృష్ణా | 798 | 2.54 |
| గుంటూరు | 615 | 1.95 |
| ప్రకాశం | 822 | 2.61 |
| నెల్లూరు | 1007 | 3.20 |
| కోస్తల్ | 6703 | 21.30 |



మౌలిక వసతుల అభివృద్ధి

**విద్యుత్ రంగానికి సబ్సిడీ జిల్లాల వారీగా**

| జిల్లా | మొత్తం సబ్సిడీ (రు. కోట్లలో) | శాతం |
|---|---|---|
| చిత్తూరు | 2086 | 6.63 |
| కడప | 1395 | 4.43 |
| అనంతపురం | 1852 | 5.89 |
| కర్నూలు | 1222 | 3.88 |
| రాయలసీమ | 6555 | 20.83 |

**విద్యుత్ రంగానికి సబ్సిడీ జిల్లాల వారీగా**

| జిల్లా | మొత్తం సబ్సిడీ (రు. కోట్లలో) | శాతం |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 2643 | 8.40 |
| నల్గొండ | 3343 | 10.62 |
| మెదక్ | 2519 | 8.00 |
| రంగారెడ్డి | 1762 | 5.60 |
| హైదరాబాద్ | 37 | 0.12 |
| వరంగల్ | 2262 | 7.19 |
| కరీంనగర్ | 1836 | 5.84 |
| ఖమ్మం | 551 | 1.75 |
| నిజామాబాద్ | 2750 | 8.74 |
| ఆదిలాబాద్ | 511 | 1.62 |
| తెలంగాణ | 18215 | 57.88 |
| మొత్తం | 31472 | 100.00 |

## యాక్సిలరేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం :

- ఎనర్జీ అకౌంటింగ్, మీటరింగ్‌తో సహా 33 కె.వి. కంటే తక్కువ సబ్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేసేందుకు "యాక్సిలరేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రవేశ పెట్టబడింది".
- పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్‌లతో పై పథకాలకు కౌంటర్ పార్ట్ ఫండింగ్.

## పనితీరు

- వివిధ కెపాసిటీల సబ్‌స్టేషన్ల ప్రారంభం - 951
- నెలకొల్పిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు - 1,56,493
- వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో రాష్ట్రం ముందంజ.

| | | |
|---|---|---|
| కొత్త పంపుసెట్ల విద్యుద్దీకరణ | - | 7.52 లక్షలు |
| **మొత్తం** | - | **22.82 లక్షలు** |

- దేశంలో వ్యవసాయ పంపుసెట్లు మన రాష్ట్రంలోనే అధికంగా వున్నాయి.
- విద్యుద్దీకరించిన ప్రాంతాలు

| | | |
|---|---|---|
| శివారు గ్రామాలు | ... | 8717 (96.91%) |
| దళిత వాడలు | ... | 6551 (94.92%) |
| బలహీన వర్గాల కాలనీలు | ... | 7923 (87%) |
| పట్టణాలు | ... | 264 (100%) |
| గ్రామాలు | ... | 26,585 (100%) |
| గిరిజన ఆవాసాలు | ... | 7364 (78%) |





- క్రమబద్ధం చేసిన అక్రమ కనెక్షన్లు

| | | |
|---|---|---|
| గృహాలు | ... | 19.5 లక్షలు |
| వ్యవసాయం | ... | 2.57 లక్షలు |
| మొత్తం కొత్త వినియోగదారులు | ... | 66.90 లక్షలు |
| **మొత్తం** | ... | **151.50 లక్షలు** |

- దేశంలోనే వినియోగదార్ల సంఖ్య మన రాష్ట్రంలోనే ఎక్కువ.
- 2005 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి మిగిలిన అన్ని జనావాసాలను విద్యుద్దీకరించాలన్నది లక్ష్యం.

## నిర్వహణ పనితీరు :

- అన్ని జిల్లాలలో విద్యుత్ సరఫరా 60 శాతం మెరుగుపడింది. (అనుబంధం-V)
- ఇళ్ళకు, వ్యవసాయానికి నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకై 'హై వోల్టేజ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్" (HVDS)ను ప్రవేశ పెట్టడం జరిగింది.
- సిస్టమ్ ఇంప్రూవ్‌మెంటు ద్వారా అన్ని స్థాయిలలో లోవోల్టేజ మెరుగయ్యింది.
- **డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు 34.14% నుంచి 19.46%కు తగ్గాయి.**
- కాలిపోయిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి.

| | | |
|---|---|---|
| పట్టణాలు, నగరాలలో | - | 4 నుంచి 16 గంటలు. |
| గ్రామీణ ప్రాంతాలలో | - | 10 నుంచి 30 గంటలు |

❖ కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానే మరొకటి ఏర్పాటు చేసేందుకు నిల్వ ఉంచిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ... 5,586

❖ హై క్వాలిటీ ఎనర్జీ మీటర్లు - 40 లక్షలు

❖ తలసరి విద్యుత్ వినియోగం 364 యూనిట్ల నుంచి 520 యూనిట్లకు పెరిగింది.

**విద్యుత్ వినియోగం (జిల్లాల వారీ)**

| జిల్లా | 1993 - 94 | 2002 - 03 |
|---|---|---|
| శ్రీకాకుళం | 310 43 | 480.16 |
| విజయనగరం | 469.81 | 491.96 |
| విశాఖపట్నం | 1172.75 | 1480.96 |
| తూ.గోదావరి | 821.88 | 1496 |
| ప.గోదావరి | 980.07 | 1935.8 |
| కృష్ణా | 1074.03 | 1623.749 |
| గుంటూరు | 921.79 | 1538.184 |
| ప్రకాశం | 880.16 | 1071.709 |
| నెల్లూరు | 861.13 | 1616.826 |
| చిత్తూరు | 1828.11 | 2257.695 |
| కడప | 927.73 | 1451.428 |





**విద్యుత్ వినియోగం (జిల్లాల వారీ)**

| జిల్లా | 1993 - 94 | 2002 - 03 |
|---|---|---|
| అనంతపుర్ | 1202.48 | 1866.12 |
| కర్నూలు | 892.05 | 1248.86 |
| మహబూబ్‌నగర్ | 1154.91 | 2272.93 |
| నల్గొండ | 1951.81 | 2650.16 |
| మెదక్ | 1737.71 | 2949.35 |
| హైదరాబాద్ | 1222.70 | 3193.79 |
| వరంగల్ | 1240.00 | 1741.148 |
| కరీంనగర్ | 1342.00 | 1941.296 |
| ఖమ్మం | 825.00 | 953.247 |
| నిజామాబాద్ | 1084.73 | 1907.639 |
| ఆదిలాబాద్ | 832.09 | 952.739 |
| మొత్తము | 25542.43 | 40188.62 |

## ఇంధన నష్టాలు :

❖ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నష్టాలు 38% నుంచి 26%కు తగ్గాయి.

❖ విద్యుత్ చౌర్య నిరోధక చట్టం క్రింద 2.24 లక్షల కేసుల నమోదు.

**విద్యుత్ రంగంలో వివిధ రాష్ట్రాల నిర్వహణ**

| రాష్ట్రం | స్థాపిత విద్యుత్ సామర్థ్యం | తలసరి విద్యుత్ సామర్థ్యం |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 10635 | 520 |
| తమిళనాడు | 9291 | 484 |
| కర్ణాటక | 4590 | 387 |
| కేరళ | 2815 | 236 |
| మహారాష్ట్ర | 13654 | 520 |
| మధ్యప్రదేశ్ | 4220 | 352 |
| గుజరాత్ | 8615 | 835 |

### విద్యుత్ రంగంలో వివిధ రాష్ట్రాల నిర్వహణ

| రాష్ట్రం | స్థాపిత విద్యుత్ సామర్థ్యం | తలసరి విద్యుత్ సామర్థ్యం |
|---|---|---|
| రాజస్థాన్ | 4511 | 334 |
| పంజాబ్ | 5656 | 921 |
| ఉత్తరప్రదేశ్ | 7603 | 176 |
| బీహార్ | 3045 | 134 |
| పశ్చిమ బెంగాల్ | 4427 | 197 |
| ఒరిస్సా | 3906 | 148 |

### వివిధ రాష్ట్రాలలో వ్యవసాయ రంగానికి విద్యుత్ పంపిణీ తీరు

| రాష్ట్రం | మొత్తం వినియోగదారులు | వినియోగదారులు | విద్యుత్ వాడకం | సబ్సిడీ |
|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 151.50 | 22.82 | 12520 | 2592.00 |
| తమిళనాడు | 151.00 | 17.76 | 9021 | 1776.00 |
| కర్ణాటక | 129.00 | 12.63 | 7794 | 1564.00 |
| కేరళ | 60.26 | 3.67 | 375 | 332.40 |
| మహారాష్ట్ర | 128.00 | 21.38 | 7600 | 2084.20 |
| మధ్యప్రదేశ్ | 64.00 | 11.29 | 4812 | 736.00 |
| గుజరాత్ | 71.00 | 5.81 | 14364 | 1277.40 |





### వివిధ రాష్ట్రాలలో వ్యవసాయ రంగానికి విద్యుత్ పంపిణీ తీరు

| రాష్ట్రం | మొత్తం వినియోగదారులు | వినియోగదారులు | విద్యుత్ వాడకం | సబ్సిడీ |
|---|---|---|---|---|
| రాజస్థాన్ | 51.00 | 5.53 | 2709 | 1768.00 |
| పంజాబ్ | 55.00 | 8.29 | 5818 | 1218.60 |
| ఉత్తరప్రదేశ్ | 83.00 | 6.50 | 4047 | 1611.00 |
| బీహార్ | 17.16 | 3.05 | 1502 | 250.00 |
| పశ్చిమ బెంగాల్ | 32.60 | 0.96 | 1295 | 144.00 |
| ఒరిస్సా | 14.31 | 0.46 | 216 | - |

- ఏపి ట్రాన్స్‌కో 73%తో అత్యుత్తమ సంస్థగా క్రిసిల్ నివేదిక

### వివిధ రాష్ట్ర విద్యుత్ బోర్డులు - క్రిసిల్ రేటింగ్స్

| ర్యాంకు | రాష్ట్రం | మొత్తం |
|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | 73.0 |
| 2 | కర్ణాటక | 71.0 |
| 3 | రాజస్థాన్ | 64.0 |
| 4 | హార్యానా | 63.0 |
| 5 | మహారాష్ట్ర | 61.5 |
| 6 | ఢిల్లీ | 53.5 |

**వివిధ రాష్ట్ర విద్యుత్ బోర్డులు - క్రిసిల్ రేటింగ్స్**

| ర్యాంకు | రాష్ట్రం | మొత్తం |
|---|---|---|
| 7 | తమిళనాడు | 47.5 |
| 8 | పంజాబ్ | 45.0 |
| 9 | ఒరిస్సా | 33.0 |
| 10 | జమ్మూ&కాశ్మీర్ | 32.5 |
| 11 | మధ్యప్రదేశ్ | 28.5 |
| 12 | కేరళ | 27.5 |

- వ్యవసాయ పంపుసెట్లు .. 22.82 లక్షలు

  ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడే ఎక్కువ.

- వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం .. 29.24%

  ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడే ఎక్కువ.

## విద్యుత్ సరఫరా పరిస్థితి :

- వోల్టేజి, సరఫరా ఎంతో మెరుగయ్యాయి.
- రోజుకు 150 నుంచి 160 మిలియన్ యూనిట్లు నిర్వహించడానికి వీలుగా ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ పటిష్టం.
- పీక్ డిమాండ్ 7 వేల మెగా వాట్లు దాటింది.
- సిస్టమ్‌లో గరిష్ట డిమాండు 7,272 మెగవాట్లను తాకింది.





- ఈ వ్యవస్థ నిర్వహించిన విద్యుత్

  2002-03 ... 43,700 మిలియన్ యూనిట్లు

  1995-96 ... 30,918 మిలియన్ యూనిట్లు

- ఇంధన నిర్వహణ 12,782 మిలియన్ యూనిట్లు అంటే 41.34 శాతం పెరిగింది.

## వ్యవసాయానికి విద్యుత్ సరఫరా :

- వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత.
- రైతుల సంక్షేమానికే ప్రభుత్వం కట్టుబడి ఉంది.



- ఉత్పత్తి వ్యయం కంటే చాలా తక్కువగా, అధిక సబ్సిడీతో వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా.
- ప్రతి పెంపు సెట్టు విద్యుద్దీకరణకు సగటు వ్యయం 30 వేల రూపాయలు.
- ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయ టారిఫ్ దేశంలోనే తక్కువ.
- వ్యవసాయ పంపుసెట్లు ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడే ఎక్కువ.

# రోడ్లు

❖ రోడ్లు రవాణా వ్యవస్థకు వెన్నెముక లాంటివి.

❖ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయి.

- మంచి రహదారి వ్యవస్థ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సౌకర్యాలు.
- వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తుల లభ్యత.
- రైతులకు మంచి గిట్టుబాటు ధరలు



❖ వీటితో పాటు...

- పారిశ్రామిక అభివృద్ధి
- రాష్ట్రంలో పెట్టుబడుల పెరుగుదల
- టూరిజం, సర్వీసు రంగాల అభివృద్ధి
- ఎక్కువ ఉద్యోగాలు





## ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే...

❖ రోడ్ల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందంజ

- రోడ్ల పొడవులో...
- తారురోడ్లు, సిమెంటు రోడ్ల వంటి సర్ఫేస్ రోడ్ల విషయంలో,
- జాతీయ రహదారుల పొడవులోను,
- రోడ్ల నిర్వహణపై పెట్టిన ఖర్చులోను రాష్ట్రం అగ్రభాగంలో వుంది.

❖ ఆంధ్రప్రదేశ్ రోడ్లు దేశంలో కెల్లా ఉత్తమ నాణ్యత ప్రమాణాలతో ఉన్నాయి.

## గణాంక వివరాలు

❖ రోడ్ల, నిర్మాణం, నిర్వహణ, వివిధ రకాల రోడ్లు, వంతెనల అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకన్నా ముందుంది.

❖ రాష్ట్రంలో మొత్తం రోడ్ల పొడవు 2,00,000 (రెండు లక్షల) కిలోమీటర్లు.

- బ్లాక్ టాప్ - 1,00,000 కి.మీ.
- మెటల్ రోడ్లు - 30,000 కి.మీ.
- ఇతర రకాల రోడ్లు - 70,000 కి.మీ.

❖ ఇవి గాక ఆర్ అండ్ బి రోడ్లు - 65,143 కి.మీ.

❖ ఇతర శాఖలవి - 1,34,857 కి.మీ.

- రోడ్ల సాంద్రత
  - వెయ్యి మంది జనాభాకు 263 కి.మీ.
  - 100 చ. కిలోమీటరుకు 73 కి.మీ.
- సంవత్సరాల వారీగా అభివృద్ధి చేసిన రోడ్ల పొడవు

| | |
|---|---|
| - 1990-91లో | 5000 కి.మీ. |
| - 1991-92లో | 6000 కి.మీ. |
| - 1992-93లో | 7000 కి.మీ. |
| - 1993-94లో | 6000 కి.మీ. |
| - 1995-95లో | 5000 కి.మీ. |
| - 1996-97లో | 6000 కి.మీ. |
| - 1997-98లో | 6000 కి.మీ. |
| - 1998-99లో | 7000 కి.మీ. |
| - 1999-2000లో | 7000 కి.మీ. |
| - 2000-2001లో | 3000 కి.మీ. |
| - 2001-2002లో | 6000 కి.మీ. |
| - 2002-2003లో | 8000 కి.మీ. |
| - 2003-04లో (అక్టోబరు వరకు) | 3000 కి.మీ. |

- 1990-91 నుంచి 1995-96 మధ్య కాలంలో రోడ్ల పొడవులో 5 శాతం మాత్రమే పెరుగుదల.
  - 1995-96 నుంచి ఇప్పటివరకు రోడ్ల పొడవు కి.మీ.లో 45 శాతం పెరుగుదల.





## బడ్జెట్

- 1995-96లో వార్షిక బడ్జెట్‌లో రోడ్ల విభాగానికి చేసిన కేటాయింపులు రూ.395 కోట్లు మాత్రమే.
- 2003-04 నాటికి ఈ బడ్జెట్ నాలుగింతలు పెరిగింది. రూ.1490 కోట్లు పెరిగింది.

## రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలోని రోడ్లు

| | | |
|---|---|---|
| - జాతీయ రహదారులు | - | 4,104 కి.మీ. |
| - రాష్ట్ర రోడ్లు | - | 8,201 కి.మీ. |
| - ప్రధానమైన జిల్లా రోడ్లు | - | 34,605 కి.మీ. |
| - గ్రామీణ రోడ్లు (ఆర్ అండ్ బి పరిధిలోనివి) | - | 18,233 కి.మీ. |
| మొత్తం రోడ్ల పొడవు | - | 65,143 కి.మీ. |

- జాతీయ రహదారుల అభివృద్ధి విషయంలో గత మూడేళ్ళుగా మన రాష్ట్రానిదే ప్రథమస్థానం.
- గోల్డెన్ క్వాడ్రిలేటరల్ (స్వర్ణచతుర్భుజి) ప్రాజెక్టును, నార్త్ - సౌత్ కారిడార్‌ను విజయవంతంగా చేపట్టడం జరిగింది.
  - 5వ నెంబరు జాతీయ రహదారిపై 1026 కి.మీ. రోడ్డును ఫోర్‌లేన్ రోడ్డుగా మార్చడం - రూ.4800 కోట్లు వ్యయం.
  - ఇప్పటివరకు 659 కి.మీ. పూర్తి.

- నేషనల్ హైవే - 7పై 772 కి.మీ. మేరకు ఫోర్ లేనింగ్ - 2007 సంవత్సరానికి పూర్తి.
- హైదరాబాదు - విజయవాడ హై వేని నాలుగులైన్ల రోడ్డుగా మార్పు - 48 కి.మీ. పూర్తి.
- రాష్ట్రంలో 1994-95 నాటికి 2940 కి.మీ. జాతీయ రహదారులు ఉండగా 2002-03 నాటికి అది 4095 కి.మీ. పెరిగింది.

## స్టేట్ హైవే అభివృద్ధి

- 1997లో ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రధాన రోడ్లను మెరుగుపరచే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.
- రూ.2,290 కోట్లు ఖర్చు చేస్తారు.
- 4,388 కి.మీ. రోడ్లను అభివృద్ధి చేసి పూర్తి చేయడం జరుగుతుంది.

## తుపాను పీడిత ప్రాంతాలకు ప్రత్యేక పథకం



- 41 బ్రిడ్జిలు, 98 భవనాలతో సహా 775 కి.మీ. పొడవు రోడ్ల నిర్మాణం పూర్తి.
- రూ.253 కోట్ల వ్యయం.





## గ్రామీణ రోడ్లు

- 1999లో మొట్టమొదటిసారిగా 18,233 కి.మీ. పొడవు గల గ్రామీణ రోడ్లు భవనాల శాఖ ఆధీనంలోకి వచ్చాయి.
- 3,482 కి.మీ. పొడవు గల రోడ్ల స్థాయిని పెంచారు.
- 153 వంతెనల నిర్మాణం పూర్తి.
- రూ.564 కోట్ల వ్యయం.
- 2148 కి.మీ. రోడ్లు, 45 బ్రిడ్జిలు ప్రస్తుతం నిర్మాణ దశలో వున్నాయి.

## లెవెల్ క్రాసింగ్‌ల స్థానంలో రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు - అండర్ బ్రిడ్జిలు

- 1995-96 నుంచి ఇప్పటివరకు సాధించిన ప్రగతి
- మంజూరైనవి - 53
- పూర్తయిన ఆర్ఓబి/ఆర్‌యుబిలు - 24
- నిర్మాణంలో ఉన్నవి - 35

## సిఆర్ఎఫ్ పనులు

- 2001-02 సంవత్సరానికి రూ.274 కోట్ల విలువగల 61 పనులు మంజూరు.
- 51 పనుల పూర్తి
- 648 కి.మీ. అభివృద్ధి

- ఆరు వంతెనల నిర్మాణం పూర్తి
- 2003-04 సంవత్సరంలో సిఆర్ఎఫ్ పనుల కింద రూ.174 కోట్ల ఖర్చుతో 77 ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాము.
- వీటిలో రూ.120 కోట్ల ఖర్చుతో 49 పనులు ప్రారంభం.

## పనికి ఆహార పథకం కింద రోడ్లు

| | | |
|---|---|---|
| - చేపట్టి పూర్తి చేసిన పనుల సంఖ్య | - | 3,513 |
| - పనుల విలువ | - | రూ.126.00 కోట్లు |
| - క్యాష్ కంపోనెంట్ విలువ | - | రూ.73 కోట్లు |
| - బియ్యం మొత్తం | - | రూ.53 కోట్లు |
| - పూర్తి చేసిన రోడ్ల పొడవు | - | 2,293 కి.మీ. |
| - గ్రేవెల్ బేస్ రోడ్లు | - | 1,903 కి.మీ. |
| - మెటలింగ్ పూర్తయినవి | - | 2,933 కి.మీ. |
| - బియ్యం మొత్తం | - | 1,83,091 మెట్రిక్ టన్నులు |
| - **మొత్తం పనిదినాలు** | - | **2,03,92,973** |

## రోడ్లు - బ్రిడ్జిల నిర్మాణంలో ప్రైవేటు భాగస్వామ్యం

- రూ.227 కోట్ల విలువ గల 19 పనులను చేపట్టాం.
- 11 పనులు పూర్తి





- 6 పనులు నిర్మాణ దశలో ఉన్నాయి.

❖ అతి ప్రధానమైన నిర్మాణం రూ.110 కోట్ల వ్యయంతో గోదావరి నదిపై జి.ఎం.సి. బాలయోగి వారధి నిర్మాణం.

## పారదర్శకత - జవాబుదారీతనం

❖ సిటిజన్ ఛార్టర్లు

❖ ఇ-ప్రొక్యూర్‌మెంట్

- కార్టెల్ ఫార్మేషన్ నిర్మూలించి పోటీతత్వానికి ప్రోత్సాహం.
- ఎక్కడ నుంచైనా టెండరింగ్
- ప్రాసెసింగ్ వ్యవధి తగ్గింపు
- కాంట్రాక్టర్లకు, ప్రభుత్వానికి వెసులుబాటు
- పొదుపు చర్యలకు అవకాశం

❖ టెండర్ సంస్కరణలో భాగం

| | | |
|---|---|---|
| - సేకరించిన పనుల సంఖ్య | - | 132 |
| - పనుల విలువ | - | రూ.277 కోట్లు |
| - సగటు టెండర్ ప్రీమియం | - | (-)11% |
| - ఆదా చేసిన మొత్తం | - | రూ.54 కోట్లు |

## జిఐఎస్

❖ ఆర్ అండ్ బిలో జిఐఎస్ ప్రవేశ పెట్టాము.

### పొరుగు రాష్ట్రాలతో పోల్చితే రాష్ట్ర స్థితి

| | ఆంధ్రప్రదేశ్ | కర్ణాటక | తమిళనాడు | కేరళ |
|---|---|---|---|---|
| రోడ్లు (లక్షల కి.మీ) | 2 | 1.44 | 2.07 | 1.46 |
| తారు రోడ్లు (లక్షల కి.మీ) | 1.09 | 0.99 | 1.4 | 0.45 |
| జాతీయ రహదార్లు (కి.మీ) | 4104 | 3452 | 3770 | 1435 |
| వేగంశ్రేణి (మి.మీ/కి.మీ) | 2000-3500 | 4200-6000 | 4000-5800 | 4000-5500 |
| నిర్వహణ ఖర్చు (రూ./కి.మీ) | 65000 | 40000 | 39000 | 35000 |

❖ నదులు, కాలువలు, రైల్వే లైన్లు, కల్వర్టులు, వంతెనలు, గ్రామాలు, అడవులు వంటి వాటితో పాటు రోడ్ నెట్‌వర్క్‌ను కూడా ఉపగ్రహ ఛాయా చిత్రాల ద్వారా డిజిటలైజ్ చేయడం జరిగింది.

❖ ఇంటర్నెట్ ద్వారా ఆన్‌లైన్ డేటా ట్రాన్స్‌ఫర్ - అప్‌డేషన్ రిపోర్టు జనరేషన్ వంటివి

❖ నిర్మాణ పనుల సమీక్ష, నిర్వహణ, ప్లానింగ్‌కు జిఐఎస్ తోడ్పడుతుంది.





❖ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే...

- మన రాష్ట్రంలో కి.మీ. రోడ్డు మెయిన్‌టెనెన్స్‌కు రూ.65 వేలు ఖర్చు పెడుతుండగా
- కర్నాటకలో      రూ.40,000
- మహారాష్ట్రలో      రూ.48,000
- గుజరాత్‌లో      రూ.58,650
- కేరళలో      రూ.35,000
- తమిళనాడులో      రూ.39,000
- మధ్యప్రదేశ్‌లో      రూ.42,000   ఖర్చు పెడుతున్నారు.

❖ రోడ్ల సాంద్రత విషయంలో మన రాష్ట్రం వెయ్యి చ.మీ.కు 727 మంది కాగా

- మహారాష్ట్రలో - 1175
- మధ్యప్రదేశ్‌లో - 452
- కర్నాటకలో - 750
- గుజరాత్‌లో - 464
- కేరళలో - 3744
- ఒరిస్సాలో - 1808

# విమానాశ్రయాలు

- పౌర విమానయాన రంగంతో పాటు ఎయిర్‌పోర్టుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం.
- ఈ రంగం కేంద్ర జాబితాలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మక పాత్ర వహించి పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించగలిగింది.

  - విమాన సర్వీసులను విస్తరించేందుకు వీలుగా ఓపెన్ స్కై పాలసీ

  - హైదరాబాద్‌లో ప్రైవేటు భాగస్వామ్యంలో ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టులు

  - పెట్టుబడుల పెరుగుదల

  - గత ఎనిమిదేళ్ళుగా రాష్ట్రంలో ఎయిర్‌పోర్టుల అభివృద్ధిలో అనూహ్యమైన అభివృద్ధి

## సాధించిన విజయాలు

- హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రిలలో ఐదు ఎయిర్‌పోర్టుల అభివృద్ధి.
- హైదరాబాద్ బేగంపేట ఎయిర్ పోర్టు అంతర్జాతీయ స్థాయికి ప్రమాణాలు - 4 ఎయిరో బ్రిడ్జిలు ఏర్పాటు - బొయింగ్ - 747 వంటి పెద్ద విమానాలు దిగేందుకు వీలుగా రన్‌వేను 11,000 అడుగుల విస్తరణ.
- విశాఖపట్నం ఎయిర్‌పోర్టు అప్‌గ్రేడేషన్ రూ.200 కోట్ల ఖర్చుతో కొత్త టెర్మినల్ బిల్డింగ్, నేవిగేషనల్ సౌకర్యాలు, పొడవైన రన్‌వే వసతులు.
- రూ.8 కోట్ల ఖర్చుతో విజయవాడ ఎయిర్‌పోర్టు స్థాయిని పెంచడం జరిగింది. దక్కన్ ఎయిర్‌లైన్స్ విమాన సర్వీసులు ప్రారంభం.





- రూ.9 కోట్ల ఖర్చుతో రాజమండ్రి ఎయిర్‌పోర్టు రన్‌వే రీకార్పెటింగ్ విమానాల రాకపోకలు ప్రారంభమవుతాయి.
- విమానాశ్రయాల అభివృద్ధి వల్ల దేశ, విదేశీ ఫ్లైట్ల సంఖ్య పెరిగింది. అంతర్జాతీయ గమ్య స్థానాలకు కనెక్టివిటీ పెరిగింది.
- హైదరాబాదు నుంచి సింగపూర్, కౌలాలంపూర్, బ్యాంకాంగ్, దుబాయ్, షార్జా, కువాయిట్, జెడ్డా, రియాద్, దోహాలకు డైరెక్టు ఫ్లైట్లు.
- లండన్, యూరప్, అమెరికాలకు ఎయిరిండియా ఫ్లైట్లు.
- ఎమిరేట్స్, మలేసియన్, కతర్, సిల్క్ ఎయిర్, ఎయిరిండియా ఇండియన్ ఎయిర్‌లైన్స్ (ఇంటర్నేషనల్) వంటి అతి ప్రధానమైన ఎయిర్‌లైన్స్ విమాన సర్వీసులు ఆరంభం.

## ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్

- హైదరాబాద్ విమానయాన కేంద్రంగా మారడంతో క్రమేణా విమానాల్లో ప్రయాణం చేసే పాసింజర్ల సంఖ్య కూడా పెరుగుతోంది.
- 1994-2003 మధ్యకాలంలో 1400 శాతం విదేశీ పాసింజర్లు పెరుగుదల



- స్వదేశీ పాసింజర్లు 42 శాతం
- 2001-2003 మధ్య అంతర్జాతీయ పాసెంజర్ల సంఖ్యలో 89 శాతం పెరుగుదల.

  - దేశంలో ఇది అత్యధికం.
- డొమెస్టిక్ పాసింజర్ల సంఖ్యలో 6 శాతం పెరుగుదల.
- అన్ని మెట్రో నగరాల్లో కెల్లా ఎక్కువ పెరుగుదల.








## ఇంటర్నేషనల్ - డొమెస్టిక్ ఫ్లైట్లతో పెరిగిన కనెక్టివిటీ

- 1994-2003 మధ్య 2.5 రెట్లు డొమెస్టిక్ (స్వదేశంలో) ఫ్లైట్ల సంఖ్య
- పెరుగుదల 70 నుంచి 163
- 44 రెట్లు ఇంటర్నేషనల్ ఫ్లైట్లు పెరుగుదల.
- గతంలో 1 ఉండేది ఇప్పుడు 45.

## హైదరాబాద్‌లో కొత్త ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు

- అంతర్జాతీయ ప్రమాణాలతో మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు - ప్రైవేటు భాగస్వామ్యంలో అభివృద్ధి.
- అత్యంత నిడివిగల రన్‌వే, 100 శాతం ఎయిరో బ్రిడ్జి కనెక్టివిటీ
- 5000 ఎకరాల విస్తీర్ణం
- దేశంలో మొదటిసారిగా ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల సమన్వయ అభివృద్ధి.
- రోడ్డు, రైలు లింకుతో ఎయిర్ పోర్టుకు మల్టిమోడల్ కనెక్టివిటీ, ఇది కూడా దేశంలోనే మొదటిది 2006లో ప్రారంభం.

# ఓడరేవులు

- వెయ్యి కి.మీ. పొడవున తీర ప్రాంతం
- కార్గో, ట్రాన్స్‌షిప్‌మెంట్‌కు అనువైన ప్రాంతం
- పూర్తిగా వినియోగించుకుంటే రాష్ట్రం "లాజిస్టిక్ హబ్"గా మారడం తథ్యం.
- పోర్టుల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక ఎగుమతుల పెరుగుదల, రెవిన్యూ ఆదాయం.
- కాకినాడ, కృష్ణ పట్నం, గంగవరంలో మూడు పోర్టుల అభివృద్ధి, ప్రైవేటు రంగం భాగస్వామ్యంలో
- గత ఎనిమిదేళ్ళలో ఓడరేవుల అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ
- అతి పెద్ద పోర్టుగా విశాఖపట్నం ఓడరేవు
- 1.8 రెట్లు పెరిగిన కెపాసిటీ
- మైనర్ పోర్టు కెపాసిటీ రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండవ అతి పెద్ద రాష్ట్రం.
- గత ఎనిమిదేళ్ళలో పోర్టుల సామర్థ్యం 4 రెట్లు పెరుగుదల.
- 1994-95 వరకు మైనర్ పోర్టుల అభివృద్ధి అంతగా జరగలేదు.
- 1995లో సరకు రవాణా సామర్థ్యం 20 లక్షల టన్నులు మాత్రమే.
- ఇప్పుడు 4 రెట్లకు పైగా పెరిగి 95 లక్షల టన్నుల వరకు రవాణా చేస్తున్నాం.





- విశాఖపట్నం మేజర్ పోర్టు గత మూడేళ్ళుగా దేశంలోని అన్ని మేజర్ పోర్టుల్లో ప్రథమ స్థానంలో నిలుస్తున్నది.
- మైనర్ పోర్టుల అభివృద్ధికి 2020 విజన్‌లో డాక్యుమెంట్‌లో పెద్దపీట వేయడం జరిగింది.
- కార్గో హాండ్లింగ్‌లో మైనర్ పోర్టుల స్థానంలో రెండవ స్థానం.
- గంగవరం, క్రిష్ణపట్నం పోర్టుల నుంచి 2007 కల్లా సరకు రవాణా చేయడానికి రూ.3000 కోట్ల పెట్టుబడులతో పథకాలు సిద్ధం.
- విశాఖ పోర్టులో 14.67 శాతం కార్గో హ్యాండ్లింగ్.



## గంగవరం పోర్టు

- మల్టిపర్పస్ డీప్ వాటర్ పోర్టుగా అభివృద్ధి
- మొదటిదశలో 2000 కోట్లు పెట్టుబడులు
- 2,50,000 డిడబ్ల్యుటి పెద్ద ఓడల రాకపోకలకు అనువుగా అభివృద్ధి
- తూర్పుతీర ప్రాంతంలో అతి లోతైన పోర్టు
- 2007 నాటికి 25 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్

గంగవరం గన్నవరం - కాకినాడ పోర్టులతో ఉత్తరాంధ్ర, పరిసర ప్రాంతాలు అభివృద్ధి

- అగ్రి ఎక్స్‌పోర్టు జోన్ ద్వారా వ్యవసాయ ఎగుమతులు
- స్పెషల్ ఎకనమిక్ జోన్, ఫార్మాసిటీ ద్వారా పారిశ్రామిక రంగంలో పోటీ

❖ కృష్ణపట్నం ఓడరేవు ద్వారా దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాలు అభివృద్ధి.

❖ స్వర్ణ చతుర్భుజి (గోల్డెన్ క్యాడ్రిలేటరల్) పథకం ద్వారా దేశంలోనే అన్ని ప్రాంతాలకు రోడ్డు లింకు

### హైటెక్స్- ప్రపంచస్థాయి ఎగ్జిబిషన్ సెంటర్

- హైటెక్స్ సంస్థకు భూమి లీజ్ సౌకర్యం 100 ఎకరాలు
- అభివృద్ధి వ్యయం రూ॥ 42 కోట్లు
- జర్మన్ మోడల్‌లో ఎగ్జిబిషన్ సెంటర్ ఏర్పాటు
- వాణిజ్య కార్యక్రమాల ప్రారంభం 2003 నుంచి
- దేశీయ, అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌లో ఇప్పటికే పేరు ప్రఖ్యాతలు





### విశాఖలో ఫార్మాసిటీ

- మౌలిక సదుపాయాల కల్పనతో 2120 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుకు రూపకల్పన
- వ్యర్థ పదార్థాల విడుదలకు కామన్ ప్లాంట్
- మెరైన్ అవుట్‌ఫాల్
- రోడ్డు సౌకర్యం
- వ్యర్థ పదార్థాల విడుదలకు పూర్తి రక్షణ కవచం గల వ్యవస్థ ఏర్పాటు
- సమర్థ విద్యుత్ సరఫరా వ్యవస్థ
- ఎ.పి.ఐ.ఐ.సి.కి చెందిన జె.వి., రాంకీ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన
- ప్రభుత్వ వ్యయం రూ॥ 23 కోట్లు

### విశాఖలో ప్రత్యేక ఆర్థిక జోన్

- జోన్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం
- 2002లో జోన్ ఏర్పాటుకు సంబంధించి విధాన ప్రకటన విడుదల
- భూ సేకరణ పనులు ప్రారంభం
- నిర్మాణ కాంట్రాక్టర్లకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ పరంగా సహకారం

| | |
|---|---|
| భూ సేకరణ | రూ॥ 105.00 కోట్లు |
| ఆన్‌సైట్ సపోర్ట్ | రూ॥ 344.10 కోట్లు |
| ఆఫ్‌సైట్ సపోర్ట్ | రూ॥ 328.70 కోట్లు |
| మొత్తం | రూ॥ 777.80 కోట్లు |

## హైటెక్స్ - ప్రపంచ స్థాయి ఎగ్జిబిషన్ సెంటర్

- హైటెక్స్ ఎగ్జిబిషన్‌కు 100 ఎకరాలు స్థలం లీజు
- 42 కోట్ల వ్యయంతో అభివృద్ధి
- జర్మన్ మోడల్‌లో ఎగ్జిబిషన్ సెంటర్ రూపకల్పన.
- 2003 నుంచి వాణిజ్య పరమైన కార్యక్రమాలు
- దేశ విదేశాల ఎగ్జిబిటర్లలో హైటెక్స్ ఇప్పటికే పాపులర్ అయింది.

## విశాఖలో ఫార్మాసిటీ

❖ అంతర్జాతీయ ప్రమాణాలతో ఔషదాల తయారీ పరిశ్రమ (ఫార్మస్యూటికల్స్) కోసం నెలకొల్పుతున్న మొట్టమొదటి "ఫార్మాసిటీ"

- అనేక మౌలిక వసతులు
- కామన్ ఎంప్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్
- వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్
- విద్యుత్, నీటి సరఫరా, మంచిరోడ్లు
- రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ఎపిఐఐసి మధ్య జాయింట్ వెంచర్
- కన్సెషన్ అగ్రిమెంట్ సంతకాలు వచ్చే ఏడాది జనవరి 9న
- మొదటిదశ నిర్మాణ - డిసెంబర్ 2004 నాటికి పనులు పూర్తి





## స్పెషల్ ఎకనమిక్ జోన్

❖ విశాఖ జిల్లాలో స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఎస్ఇజడ్) ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం.

❖ 2002లో ఎస్ఇజడ్ విధానం.

❖ ఆఫ్‌సైట్, ఆన్‌సైట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు 777.80 కోట్లు

| | | |
|---|---|---|
| - స్థల సేకరణ | - | రూ.105.00 కోట్లు |
| - అన్‌సైట్ సపోర్ట్ | - | రూ.344.10 కోట్లు |
| - ఆఫ్‌సైట్ సపోర్ట్ | - | రూ.328.70 కోట్లు |
| మొత్తం | - | రూ.777.80 కోట్లు |

# ఎపిఎస్ఆర్‌టిసి

- ఆర్టీసి బస్సు డిపోల సంఖ్య 1995-96 నాటికి 194 ఉండగా అక్టోబరు 2003 నాటికి 212కు పెరిగింది. 9.28 శాతం పెరుగుదల ఉంది. అదే విధంగా...
- బస్ స్టేషన్లు - 437 నుంచి 756 (73 శాతం పెరుగుదల)
- బస్ షెల్టర్లు - 1363 నుంచి 1878 (37.78 శాతం పెరుగుదల)
- బస్సుల సంఖ్య - 16,248 నుంచి 18,892 (16.27 శాతం పెరుగుదల)
- జారీ చేసిన బస్ పాసులు- 30,40,507 నుంచి 56,09,737 (84.50 శాతం పెరుగుదల)
- 12 సంవత్సరాల లోపు బాలలకు - పదవతరగతి విద్యార్థినులకు ఉచిత బస్‌పాస్‌లు.
  - 3,56,459 నుంచి 7,30,048 (104.81 శాతం పెరుగుదల)
- సగటున రోజుకు బస్‌ల రాకపోకలు

  (లక్షల కిలోమీటర్లలో) - 48.39 నుంచి 60.72 (25.48 శాతం పెరుగుదల)
- గ్రామాలకు బస్ సౌకర్యం
  - 23,014 నుంచి 24,336 (5.74 శాతం పెరుగుదల)





## ఆర్టీసీ సాధించిన విజయాలు (1995-96 నుంచి 2003-04 వరకు)

- కొత్త బస్సులు
  - 13,975 కొత్త బస్సులు - కొత్త రూట్లలో కొన్ని - పాత బస్సుల స్థానంలో మరికొన్ని.
  - వీటిలో 4195 ఎక్స్‌ప్రెస్/లగ్జరీ/హైటెక్/ఎసి/వోల్వో/వీరా బస్సులు కొత్త రూట్లలో లేదా పాత బస్‌ల స్థానంలో ప్రవేశపెట్టారు.



## ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీ

| సంఖ్య | 1995-96 | 2003-04 అక్టోబరు 2003 వరకు | వృద్ధి శాతం |
|---|---|---|---|
| బస్ డిపోలు | 194 | 212 | 9.28 |
| బస్ స్టేషన్లు | 437 | 756 | 73.00 |
| బస్ షెల్టర్లు | 1363 | 1878 | 37.78 |
| బస్‌ల సంఖ్య | 16248 | 18892 | 16.27 |
| మొత్తం బస్‌పాస్‌ల జారీ | 3040507 | 5609737 | 84.50 |
| 10వ తరగతి వరకు ఉచిత బస్‌పాస్‌లు - 12 సం.ల లోపు మరియు విద్యార్థినులు | 356459 | 730048 | 104.81 |
| దినసరి సగటు రాకపోకలు -కి.మీ (లక్షలు) | 48.39 | 60.72 | 25.48 |
| బస్‌లు నడిపే గ్రామాల సంఖ్య | 23014 | 24336 | 5.74 |

- రైతుల సేవలో ఆర్టీసీ (1995-2004)
- 526 రైతుబజార్ బస్‌లు
- ఉపాధి
  - 35,678 ఉద్యోగాలు
  - 5399 మహిళలు

# రైళ్లు

- 1995-2003 మధ్యకాలంలో రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన రైళ్ళు - 122
- కొన్ని ముఖ్యమైన రైళ్ళు
  - విశాఖపట్నం - నిజాముద్దీన్ స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్
  - సికింద్రాబాద్ - నిజాముద్దీన్ రాజధాని ఎక్స్‌ప్రెస్
  - చెన్నయ్ - విశాఖపట్నం వీక్లీ ఎక్స్‌ప్రెస్
  - తిరుపతి - కాకినాడ ఎక్స్‌ప్రెస్
  - విజయవాడ - చెన్నయ్ - జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్
  - సికింద్రాబాద్ - సిర్పూర్ కాగజ్‌నగర్ తెలంగాణా ఎక్స్‌ప్రెస్
  - సికింద్రాబాద్ - విజయవాడ శాతవాహన ఎక్స్‌ప్రెస్
  - విశాఖపట్నం - విజయవాడ జన్మభూమి ఎక్స్‌ప్రెస్
  - సికింద్రాబాద్ - గౌహతి ఎక్స్‌ప్రెస్.